విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
సోమవారం 25 మార్చి 2024
8 పేజీలు

పశ్చిమ ప్రాంతంపై పోకస్

- వైసీపీకి అవే బలం
- వాటిపై ప్రత్యేక దృష్టి సారించిన టీడీపీ
- పోటీలో హేమా హేమీలే
- గెలుపుపై ఎవరికివారే ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్న నేతలు
- ఇరు పార్టీల్లో వలసల జోరు
- అంతు పట్టని ఓటర్ నాడి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార వైకాపా ప్రతిపక్ష టీడీపీలు పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక పోకస్ పెట్టాయి. దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి ఈ నియోజకవర్గాల్లో తిరుగు లేదంటున్న వైకాపా నేతలకు చెక్ పెట్టేందుకు టీడీపీ సిద్ధంగా ఉంది. గెలుపుపై పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరికివారే ధీమా వ్యక్తం చేస్తుండగా బరిలో నిలిచిన అభ్యర్థులు కూడా హేమా హేమీగానే పోటీ ఇస్తున్నారు. మొత్తం మీద గమనిస్తే జిల్లాలో పశ్చిమ ప్రాంతంపై వైకాపా టీడీపీ ప్రత్యేక దృష్టి సారించాయి. 2009,2014,2019 సార్వత్రిక ఎన్నికలను గమనిస్తే కాంగ్రెస్ తదనంతరం వైకాపా నేతలే అ నియోజకవర్గాల్లో ఆధిపత్యం ప్రదర్శించారు. దానిని బద్దలు కొట్టేందుకు తెలుగుదేశం ప్రత్యేక వ్యూహాలను రచిస్తుంది. దర్శి, కనిగిరిలో అధికారం అటు ఇటు మారుతుండగా యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో అధికార పార్టీ రెండు దఫాలు ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తీర ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ పట్టు సాధించింది. ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ప్రాంతంపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. వైకాపా నుంచి 2019లో ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాగుంట శ్రీనివాసరెడ్డి వైకాపాకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఒంగోలు పార్లమెంట్ నుంచి మాగుంట శ్రీనివాసరెడ్డి లేదా తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఎంపీగా బరిలో దించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది. నేడో రేపో ఒకరిని తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించనున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాగుంట శ్రీనివాసరెడ్డి పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాంతంలో రెడ్డి, ఎస్సీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన ఓటింగ్ శాతం అధికంగా ఉంది. ఆ ఓట్లను చీల్చే సత్తా మాగుంట శ్రీనివాసరెడ్డికి లేకపోలేదు. టీడీపీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎంపీ మాగుంటను అదే విధంగా అసెంబ్లీకి ముత్తుముల అశోక్‌రెడ్డిని మార్కాపురం నుంచి కందుల నారాయణరెడ్డిని, కనిగిరి నుంచి ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని రంగంలోకి దించింది. రెడ్డి సామాజిక వర్గానికి ప్రాబల్యంకలిగిన అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ బరిలో దించింది. మరోపక్క అధికార వైసీపీ ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించగా గిద్దలూరు నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాగార్జునరెడ్డిని, మార్కాపురం నుంచి వైశ్య సామాజిక వర్గానికి చెందిన అన్నా రాంబాబును, కనిగిరి నుంచి యాదవ సమాజిక వర్గానికి చెందిన దద్దాల నారాయణ యాదవ్‌ను దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని బరిలో దించింది. వీరందరూ రాజకీయాల్లో ఆరితేరినవారే. ఒకరిపై ఒకరు దీటైన పోటీ ఇచ్చేవారు. వీరి మధ్య ఎన్నికల్లో రసవత్తరంగా పోటీ జరగనుంది. ఇరు పార్టీలు వివిధ రకాల సర్వేలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. అన్ని రకాల

మిగతా 2 లో ...

బుల్లెట్‌పై..బూచేపల్లి ప్రచారం

విశాలాంధ్ర-దర్శి : ప్రజాసేవ సేవ చేసెందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఓటు వేసి గెలిపించాలని దర్శి వైసీపీ అభ్యర్థి డాక్టర్ బుచేపల్లి శివప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం నగర్ పంచాయతి పరిధిలోని 11వ వార్డులో భార్య నందిని, జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వేంకాయమ్మలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మసీద్‌లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శివ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం లో బుచేపల్లి కుటుంబం పార్టీలకు అతితంగా ప్రజాసేవ చేస్తున్నామని అభివృద్ధి మా లక్ష్యంగా సొంత నిధులతో దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పధకాలు ప్రతి కుటుంబన్ని లక్ష్యాధి కారులు అయ్యారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని జగన్ మోహన్ రెడ్డి కోరుతున్నారని టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు ఒక్క అవకాశం ఇవ్వాలని మీ ముందుకు వస్తున్నాడని ఓటు వేయవద్దని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వేంకాయమ్మ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి బుచేపల్లి కుటుంబ నీకె సాధ్యం అని అన్నారు. శివప్రసాద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బుల్లెట్‌పై ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్ ఎం బాషా, కన్వీనర్ వేంకటరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం కోసం పోరాటంలో ఎస్టీయు పాత్ర ఎనలేనిదని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కనిగిరిలో జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య అధ్యక్షతన ఎస్టీయు జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు. ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి ముందుండి నడిపించిన సంఘమనీ, ఉపాధ్యాయులు ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనా కొనియాడ దగినదన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్, ఇంక్రి మెంట్లు, డిఎ,హెచ్‌ఆర్ఎ, ఎఎయస్, పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటా లతోనే సాధ్యమైందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, బి.వెంగళ్ రెడ్డి, సి.శ్రీని వాసులు మాట్లాడుతూ వీణా విజయ రామరాజు, కత్తి నరసింహారెడ్డి లాంటి పోరాట యోధులు పనిచేసిన సంఘం ఎస్టీయు అనీ, గత

మిగతా 2 లో ...

బడుగులను బలి తీసుకోవడమేనా..సామాజిక న్యాయం

టీడీపీ అభ్యర్థి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదన్న విషయం రాజంపేట గ్రామంలో చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మద్దులూరి మాల కొండయ్య అన్నారు. సీఎం సొంత జిల్లాలో భూ కబ్జాలకు భయపడి బీసీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని చీరాల టీడీపీ ఇంచార్జి మాలకొండయ్య తీవ్రంగా ఖండించారు. జగన్ రెడ్డి భూ అక్రమణలకు బీసీ చేనేత కుటుంబం బలన్మరణం పొందటం చాలా బాధాకరమని, రోజు రోజుకు జగన్ రెడ్డి అనుచరుల అరాచకాలు శృతి మించుతున్నాయన్నారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డీ ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యతని, వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందని, రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం చాలా

మిగతా 2 లో ...

వైసీపీ కార్యకర్తలకు అండగా నిలబడతా

అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : వైసీపీ కార్యకర్తలు ఎవరికి భయపడేసిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బల్లికురవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలతో గ్రామాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికలలో ఒక సైనికుడిలా పనిచేసి వైకాపా విజయానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు విభేదాలు వీడి కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేసి ప్రతి గ్రామం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకురావాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి జగనన్న పాటుపడుతూ పేదల పక్షాన నిలబడుతున్నారన్నారు.సంక్షేమ పథకాల అమలు కావాలన్నా రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న జగనన్నతోనే

మిగతా 2 లో ...

కొండేపి ఎమ్మెల్యే స్వామికి మాతృవియోగం

విశాలాంధ్ర-టంగుటూరు : కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాతృమూర్తి డోలా సుబ్బమ్మ (83) అనారోగ్యంతో శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి స్వస్థలమైన టి నాయుడుపాలెంలోని వారి స్వగృహం వద్ద ఆమె పార్థివ దేహాన్ని బంధువులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సందర్శనార్థమై ఉంచారు. ఆమె మృతి పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కే అచ్చం నాయుడు ఫోన్లో ఎమ్మెల్యే స్వామిని పరామర్శించి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు డోల సుబ్బమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరిలో ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, దామచర్ల పూర్ణచంద్రరావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దివి శివరాం, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తదితరులు నివాళులర్పించారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంత్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, బెల్లం సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, కస్సుర్తి భాస్కర్, జక్కుల శీను మరియు మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

పశ్చిమ ప్రాంతంపై పోకస్

(మొదటిపేజీ తరువాయి)

సమీకరణలను పరిశీలిస్తే ఏ పార్టీకి ఆ పార్టీనే తాము గట్టి అభ్యర్థులను బరిలో దించామనే ధీమాలో ఇరు పార్టీల అధిష్టానం ఉంది. గతంతో పోల్చుకుంటే ఈసారి తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపిని కలుపుకొని కూటమి పేరుతో ఎన్నికలకు సంసిద్ధం కాగా వైకాపా మాత్రం ఒంటరిగా పోటీకి సిద్ధమైంది. ప్రధానంగా ఇరు పార్టీలపైనే పోటీ ఉంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇరు పార్టీల్లో ఉన్న నేతలు ఇటు అటు మారుతూ అటు ఓటర్లను, ఇటు పార్టీలను అయోమయానికి గురిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నాడి ఎలా ఉంటుందోనన్న చర్చ జరుగుతుంది. మరోపక్క తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే పశ్చిమ ప్రాంతంలో పర్యటించేందుకు చంద్రబాబు, లోకేష్ పర్యటనలు గతంలో ఖరారు కాగా అనివార్య కారణాల వలన వాయిదా పడ్డాయి. ఈ వారంలో లేదా వచ్చే వారంలో చంద్రబాబు, లోకేష్ పశ్చిమ ప్రాంతంలో పర్యటించనున్నట్లు సమాచారం. అదే విధంగా వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి కూడా పశ్చిమ ప్రాంతంపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పులివెందుల నుంచి ప్రారంభించనున్న జగన్ బస్సు యాత్ర పశ్చిమ ప్రాంతంలోని అన్ని నియోజకవర్గాలను టచ్ చేసే విధంగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద వైకాపా, తెలుగుదేశం పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక పోకస్ పెట్టాయి. పశ్చిమ ప్రాంతం ఓట్లపైనే ఎంపీ అభ్యర్థి గెలుపు ఆధారపడి వుంది. దీంతో ఎంపీలుగా టీడీపీ, వైకాపా నుండి బరిలో దిగుతున్న మాగుంట రాఘవరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు కూడా ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం. వీరి ప్రభావం వలన ఏ మేరకు ఓటర్లను ప్రభావితం చేస్తారో చూడాలి.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడతోనే రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం కర్లపాలెం మండలం ఎంపీరాజుపాలెంకు చెందిన 20 మంది నూతన ఓటర్లు వేగేశన సమక్షంలో పార్టీలో చేరారు. వేగేశన మాట్లాడుతూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి కావాలంటే చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. దూరదృష్టి ఉన్న నేత చంద్రబాబు లేని లోటు 5 ఏళ్ల వైసీపీ పాలనలో చూశామన్నారు. రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపుదాం అని వర్మ పిలుపునిచ్చారు. అనంతరం సయ్యద్ షబ్బీర్, సయ్యద్ సోహెల్, సయ్యద్ అలియాజ్, షేక్ సోహెల్, షేక్ ఇమామ్ అలీ, పఠాన్ బాజీ, షేక్ రియాజ్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సల్మాన్, షేక్ అక్రమ్, షేక్ అప్రోజ్, షేక్ వాసిఫ్, షేక్ నాగూర్, షేక్ అఫ్రోజ్, షేక్ మోహిద్దీన్, షేక్ ఇలియాజ్, షేక్ జాన్ సైదా, షేక్ జానీ, షేక్ కాజా, సయ్యద్ జానీ భాషలకు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు.

పూణేలో 'ఉగ్ర' ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మహారాష్ట్రలోని పూణె సిటీలో కనిగిరి టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి హాజరైన టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కనిగిరి టీడీపీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, కనిగిరి నియోజకవర్గానికి చెందిన పూణె సిటీలో ఉన్న కనిగిరి ప్రజలు తనను ఆదరించి తన విజయానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రేపు జరగబోయే ఎన్నికల్లో తప్పకుండా తమ గ్రామానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకొని తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను కనిగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కనిగిరి నియోజకవర్గం చిరకాల కోరిక వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కొళాయిలు, నిమ్జ్, ట్రిపుల్ ఐటి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కనిగిరిలో నియోజకవర్గానికి చెందిన పలువురు పూణెలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆర్‌కె వలి, షేక్ నాయబ్ రసూల్, షేక్ రజ్జబ్‌బాషా, జనసేన నాయకులు రవికుమార్, వెంకట్, శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అభినందనలు తప్పవు

విశాలాంధ్ర-తర్లుపాడు :

ఈ ఏడాది మార్చి 10 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ఐదవ తరగతిలో చేరినందుకు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలలో కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాల కు చెందిన ఆరు మంది విద్యార్థులు హాజరు కాగా అందులో ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయికి సీట్లు రావడం జరిగింది . దీంతో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎస్ కే మౌలాలి గురుకుల పాఠశాల సీట్లు సాధించిన కొమ్ము అక్షిత, కొమ్ము బ్లెస్సి, కె తేజ రాణి,కె హర్షవర్ధన్ లను స్థానిక పాఠశాలలో వారిని ఘనంగా అభినందించి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఐదవ తరగతిలో ప్రవేశం ఉంటుందన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పేదల పాలిట వరమని అన్నారు. ఈ పాఠశాలలో సీట్లు సాధించిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయుడు సేక్షావలి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాలలో చర్చలు, పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడిచే విధంగా వ్యవ హరించడం అన్యా యమన్నారు. సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ విశేష సేవలందించిన ఉద్యో గులకు పెన్షన్ ఇవ్వడం ఎంతైనా అవసరమన్నారు. చాలా కాలంగా పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా చేపట్టిన పాఠశాలల విలీన ప్రక్రియ ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం కలిగించే అవకాశం ఉన్నందున దీనిపై పునరాలోచన చేయాలన్నారు. నిబద్ధతతో పనిచేసే ఎస్టీయులో సభ్యులుగా చేరి సమస్యల సాధనలో పాలుపంచు కోవాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మారం వెంకారెడ్డి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం రెడ్డి నగర్ లో బిజ్జం పుల్లారెడ్డి ధనలక్ష్మి దంపతుల కుమార్తె వెంకట శిరీష వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు వధువు స్వగృహంలో జరిగిన, ఈ వేడుకల్లో పెళ్లివారు ఆహ్వానం మేరకు అద్దంకి నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా నిలబడతా

(మొదటిపేజీ తరువాయి)

సాధ్యమని, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. గ్రామాలలో కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రలు జరుగుతాయని అలాంటి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు.ఎన్ని రాజకీయ పార్టీలు కూటమిగ కలిసి వచ్చిన ప్రజలంతా జగనన్న వెంటనే ఉన్నారన్నారు. అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని రానున్న రోజుల్లో పార్టీ కృషి చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముద్ద పాట్టి చంద్రశేఖర రావు (శంకరన్న),మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస రెడ్డి,కొనిదన సర్పంచి తన్నీరు లేపాక్షి విష్ణు, ఎల్బూరి రవీంద్రబాబు,కె శంకర్ రెడ్డి, మద్దినేని అశోక్,జి సీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం

(మొదటిపేజీ తరువాయి)

బాధాకరమన్నారు. జగన్ రెడ్డి సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు నన్నారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేసి, వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేక సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు అని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నాడన్నారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశా రన్నారు. నేటికీ నిందితులపై చర్యల్లేవన్నారు. ఈ సంఘటన మరువక ముందే ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారన్నారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నా రని, వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇకనైనా బీసీలపై దమన కాండ ఆపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు పేర్నమిట్ట గ్రామాలకు చెందిన వైసిపి పార్టీ నుండి టిడిపి పార్టీలోకి బాగావలస బాటలు పట్టారు, ఆదివారం ఒంగోలు బియన్ కుమార్ తన కార్యాలయంలో న్యాయవాది మంగళ పూడి ఆదిత్య ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ 20 కుటుంబాలు, అలగేనూకతోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేర్నమిట్ట 41 వ డివిజన్ కు చెందిన వైసిపి 10 కుటుంబాలు బియన్ విజయ కుమార్ సమక్షంలో చేరారు, వీరికి టిడిపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు, రాబోయే ఎన్నికలలో అఖండ మెజార్టీతో తమగెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, టిడిపి యువ నాయకులు బొమ్మాజీ అనిల్, టిడిపి నాయకులు వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, కరిచేటి శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను, తన్నీరు వెంకటరావు, నూక తోటి మధు, తాటి అనిల్ కుమార్, చిరంజీవి, తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కంకణాల గోపి పాల్గొన్నారు,

ఆర్‌పీఎఫ్ ఎస్ఐగా క్రాంతికుమార్‌కు పదోన్నతి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక రైల్వే ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐగా పని చేసిన బివిఎస్ క్రాంతికుమార్ ఎస్ఐగా పదోన్నతి పొందారు. సికింద్రాబాద్ డివిజన్ రామగుండం రైల్వే స్టేషన్‌కు బదిలీ కావటంతో ఆయనను సిబ్బంది, స్థానికులు పలువురు ఆదివారం శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దొనకొండలో గత రెండేళ్ళుగా పని చేసిన ఆయన రైళ్ళల్లో దొంగతనాలు అరికట్టడం, రైల్వే ఆస్తులను కాపాడటంలో చూపిన ప్రతిభకు ఉన్నతాధికారులు పదోన్నతితో సత్కరించారు. స్థానికంగా అందరితో ఎంతో స్నేహపూర్వకంగా ఉండే క్రాంతికుమార్ బదిలీ కావటం బాధాకరమని, తాను చేసిన సేవలకు పదోన్నతి పొందటం ఎంతో సంతోషమంటూ పలువురు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కాపురం ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ యం.వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, భాస్కర్, అబ్బులు, దొనకొండ సిబ్బంది శ్రీనివాసరావు, కోటిరెడ్డి, మురళీ, అజయ్‌కుమార్ తదితరులున్నారు.

పేదల డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ సంస్మరణ సభ

విశాలాంధ్ర - చీరాల : చీరాల ప్రాంతంలో కాన్పుల కోసం వచ్చే పేదల పాలిట దేవుడిగా డాక్టర్ ప్రసాద్ గుర్తింపు పొందారని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం చీరాల రోటరీ క్లబ్ ఆవరణలో రోటరీ క్లబ్, కలాంజలి సంయుక్త ఆధ్వర్యంలో, డాక్టర్ పొలవరపు ప్రసాద్ సంస్మరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఎందరో పిల్లలకు తన వృత్తి ద్వారా జన్మనిచ్చి,తల్లులకు పునర్జన్మ నిచ్చిన గొప్ప వైద్యులు వెంకటేశ్వర ప్రసాద్ అని అన్నారు.సామాజిక సేవలో సాహిత్య సేవలో ఆయన అందించిన సేవలు గొప్పవని అన్నారు.. అతి తక్కువ ఫీజుతో పేదలకు వైద్యం అందించి పేదలపాలిట దేవుడిగా పేరుగాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి కృష్ణమూర్తి,ఆడిటర్ శ్రీమన్నారాయణ, గౌతమ్, కరణం శ్రీనివాసరావు, రమేష్, డాక్టర్ బాబురావు, వడలి రాధాకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి,రమణ, నాగవిరభద్రాచరి, వెంకట్రావు, సురేష్, పొలవరపు జనార్ధనరావు, జగదీష్ పాల్గొన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలో తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు క్యూలు కడుతున్నారు. మండలంలోని సూరవారిపల్లె పంచాయతీ, మొట్టుపల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు యరదేశీ పొందు తన అనుచరులు ముఖ్య నాయకులతో సహా వైసీపీకి గుడ్ బై చెప్పి గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీని వీడిన వారికి అశోక్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ, ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు స్థానికునికి, స్థానికేతరునికి జరిగే ఎన్నికలు అని గిద్దలూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టిడిపిలో చేరిన యరదేశీ రంగయ్య, దమ్ము తిరుపాలు, యరదేశి వెంకటేశ్వర్లు, యరదేశి వెంకట రంగయ్య, కొమరోలు బాబు, కొమరోలు ఆంజనేయులు, మేరుపల్లి కేశవ, దమ్ము తిరుపాల్, దమ్ము శ్రీను, దమ్ము అల్లూరయ్య బోయిళ్ళ సుబ్బయ్య వడ్డే కేశాలు, చెన్నకేశవులు, యరదేశి రవీంద్ర, యరదేశి పెద్ద రంగయ్య, దమ్ము కొండయ్య, దమ్ము రంగస్వామి, మరియు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈత మట్టలతో పురవీధుల్లో క్రైస్తవుల ర్యాలీలు

ఘనంగా మ్రానికొమ్మల ఆదివారం

త్రిపురాంతకం

దొనకొండ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్సీఎం చర్చి నందు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ జాన్ సందేశం ఇస్తూ మట్టల ఆదివారము నుండి ఈస్టర్ వరకు పవిత్రవారంగా క్రైస్తవులు కొనియాడతారన్నారు. ఏసుప్రభు ఏరుషలేము పట్టణానికి గతంలో చాలాసార్లు వచ్చారని చివరిసారిగా తను మరణిస్తానని తెలిసి ఆ పట్టణానికి వచ్చారన్నారు. ఒక గాడిద పిల్లపై కూర్చుని ఏసుక్రీస్తు వస్తున్నప్పుడు ఎరుషలేము ప్రజలు కొందరు ఆనందముతో ఆయనను యేసు రాజుకు జయము అని స్తుతించారనీ, కొందరు ధర్మశాస్త్ర బోధకులు ఆవేశంతో వారిని వారించారని, మరికొందరు ప్రజలు ఏసుప్రభు మరణించబోతున్నాడని ఆవేదన చెందారన్నారు. ఏసు వస్తున్న సమయంలో అక్కడి ప్రజలు ఆయన వచ్చే దారిలో గుడ్డలను పరుస్తూ తాటి మట్టలను, ఈత మట్టలను, పరుస్తూ జయ జయ ధ్వానాలు చేశారన్నారు. ఎరుషలేము లోని ధర్మశాస్త్ర బోధకులు ఏసుప్రభువును బంధించి అన్యాయంగా నేరారోపణ చేసి మరణశిక్ష విధించి ఆయనను చంపేందుకు సిద్ధమయ్యారన్నారు. ఈ విధంగా ఏసు ప్రభువు మానవాళి పాపపరిహారార్థమై మరణానికి ఎదురు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు పీటర్ ఫీలో, అఖిల, శిరీష, ఉపదేశి జయన్న, చర్చి పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం లూథరన్, బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు లూథరన్ చర్చి పాస్టర్ రత్న రాజు, బాప్టిస్ట్ చర్చి పాస్టర్ నాని జాన్ ఆధ్వర్యంలో జరిగాయి. త్రిపురాంతకం, రాజుపాలెం పురవీధుల్లో ఈత మట్టలను పూలతో అలంకరించి బారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యేసు రాజుకు జయం, ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతించ బడును గాక అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్న రాజు, నాని జాన్ ప్రసంగిస్తూ మానవాళిని రక్షించుటకు యేసు క్రీస్తు మనుష రూపములో ఈలోకానికి వచ్చెనని అన్నారు. యేసు ప్రభువును శిలువ వేసే ముందు ఆదివారం ఈ మట్టల ఆదివారం ఏరుషలేములో నిర్వహించారని తెలిపారు. యేసు క్రీస్తులా ప్రతి ఒక్కరూ ప్రేమ జాలి దయ కలిగి జీవించాలని సూచించారు. సండే స్కూల్ టీచర్స్ వసుంధర, ఆకాంక్ష, సంఘం పెద్దలు, స్త్రీలు, పురుషులు చిన్నారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: లోక రక్షకుడు క్రీస్తు ప్రభువు గాడిద పిల్లనెక్కి రాజుగా యెరూషలేముకు చేరుకున్న సందర్భంలో ఆనాటి యూదులు ఒలీవ కొమ్మలతో కిరీటమును అల్లి క్రీస్తు శిరస్సున అలంకరించి, ఖర్జూర మట్టలు చేత పట్టుకుని యూదుల రాజా హోసన్నా...దావీదు తనయా హోసన్నా అంటూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు మ్రాని కొమ్మల ఆదివారంగా కొనియాడటం ఆచారంగా వస్తుంది. స్థానిక కతోలిక సంఘం వారు సెయింట్ ఆన్స్ హాస్పటల్ నుంచి మ్రాని కొమ్మలు చేబూని దావీదు తనయునకు హోసన్నా అంటూ ఎలుగెత్తి చాటుతూ పునీత అంతోని వారి దేవాలయం చేరుకున్నారు. రెవ.ఫాదర్ గుడిపల్లి థామస్ ప్రార్ధనలు నిర్వహించి మ్రానికొమ్మల ఆదివారం యొక్క విశిష్టతను వారికి వివరించారు. సెయింట్ ఆన్స్ సిస్టర్స్ కతోలికులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని ఏబియం చర్చి పాస్టర్ డి.ప్రభుదాస్ ఆధ్వర్యంలో సండే స్కూల్ చిన్నారులు, సంఘస్తులు, సంఘ పెద్దలు పూలతో అలంకరించిన ఈత మట్టలతో పురవీధుల్లో రాజులకు రాజుకే జై...ప్రభువుల ప్రభువుకే జై..అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఇదే విధంగా మండలంలోని అన్ని చర్చిల క్రైస్తవులు మ్రానికొమ్మల ఆదివారం భక్తి శ్రద్ధలతో కొనియాడారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కె.గౌరీ శంకర్, వాసవి క్లబ్ రీజియన్ మేనేజర్ వై.సత్యనారాయణ సూచించారు. వాసవి క్లబ్ నిజాంపట్నం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారి సహకారంతో ఆదివారం నిజాంపట్నంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.జ్ఞానేంద్రియాల్లో ప్రధానమైనవి కండ్లు అని అలాంటి కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ శిబిరంలో మొత్తం 223 మందికి కంటి పరీక్షలు చేయగా వారిలో 127 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందని వైద్యులు డాక్టర్. మేఘన తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి ఇన్చార్జీ గంగాధర్, రెడ్ క్రాస్ సొసైటీ జాయింట్ సెక్రటరీ బసవరాజు, వాసవి క్లబ్ నిజాంపట్నం ప్రెసిడెంట్ భయా శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు వై.వాసు, ఏం మహేంద్ర కుమార్, కొల్లిపర శ్రీనివాసరావు, అంతి రాజులు, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైమా హాస్పిటల్‌లో యూరాలజి సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రామకృష్ణా పురం పంచాయితీ పరిధిలో ఉన్న హైమా ఆసుపత్రిలో నూతనంగా యూరాలజీ హెల్త్ కేర్ సేవలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియోజక వర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్, మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు గోరంట్ల సుబ్బారావు, హైమ సుబ్బారావు, నవీన్, వెన్నెల, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు...?

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున చీరాల నియోజక వర్గంలో పోటీ చేసే అభ్యర్థి విషయం తేలలేదు. దీని కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపికకు అభిప్రాయాలను సేకరిస్తున్నారు. అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా, అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటించాయి. భాజపా, జన సేన, తెదేపాలు కూటమి కట్టి ఎన్నికలకు వెడుతున్నాయి. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించక పోవడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో సందిగ్ధత నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి తనయ వై ఎస్ షర్మిలను ఏపీసీసీ అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి నాయకుల్లో ఉత్సాహం పెరిగింది. ఆశావహుల నుండి అధిష్టానం దరఖాస్తులు తీసుకున్నది. స్థానికులకు ప్రాధాన్యత నిస్తారా... స్థానికేతరులకు అవకాశం ఇస్తారా అని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. ఎవరికి అభ్యర్థిత్వం వరించినా చీరాలలో ఉనికి చాటుతామని కాంగ్రెస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

గణపతి స్వామి ముఖ ద్వార మంటపం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలోని హస్తినాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గణపతి స్వామి వారి ముఖ ద్వార మంటపం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కలశ స్థాపన చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియోజక వర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చీరాల నియోజక వర్గ తెదేపా అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రేపు రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం పంచాయితీ తిమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలోవెలసిన శ్రీ తిరుమలస్వామి దేవస్థానం హర్షికోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన వారికి వరుసగా రూ.60,000,రూ.40,000, రూ.30,000,రూ.20,000 రూ.10,000 నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.

వైసీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి

- కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్
- మండలంలో నారాయణకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసీపీ సంక్షేమ ప్రభుత్వం తిరిగి రావాలని ప్రజలు ఆశీర్వదించి అండగా నిలబడి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కోరారు. ఆదివారం మండలంలోని ఉప్పలపాడు, నల్లమడుగుల, ఆనికలపల్లి పంచాయితీల్లో దద్దాల నారాయణ యాదవ్ సుడిగాలి పర్యటన చేశారు. మండల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున దద్దాల నారాయణ యాదవ్‌కు స్వాగతం పలుకుతూ పూల మాలలతో బ్రహ్మరథం పట్టారు. దద్దాల నారాయణ యాదవ్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చారని అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా సామాజిక న్యాయం పాటించి ప్రతి ఒక్కరికి సమానంగా సంక్షేమ పథకాలు అందే విధంగా జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీకి అండగా నిలబడి కనిగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్‌ను కోరారు. ముందుగా నారాయణ యాదవ్ మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వైసీపీ నాయకులు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, ముడిమాల నారాయణరెడ్డి, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, అశోక్, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బసివి శేఖర్, పులి రామచంద్రారెడ్డి, మాల్యాద్రిరెడ్డి, ప్రవీణ్, యూత్ అధ్యక్షులు బి రమణయ్య, సంగిశెట్టి వాసు, ఎస్‌కె ఖాజా, మన్నేపల్లి పెద్దన్న, రాజమోహన్‌రెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, బోయిన జాని, డాక్టర్ గోష్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

బలహీన వర్గాలను బలి తీసుకోవడమేనా సామాజిక న్యాయం..?

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదన్న విషయం రాజంపేట గ్రామంలో చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి జగన్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి భూ అక్రమణలకు బీసీ చేనేత కుటుంబం బలన్మరణం పొందటం చాలా బాధాకరమని, రోజు రోజుకు జగన్ రెడ్డి అనుచరుల అరాచకాలు శృతి మించుతున్నాయన్నారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డీ? ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయమా అని, ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత అని, వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందని, రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. జగన్ రెడ్డి సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసు కుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునన్నారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారు మారు చేసి, వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేక సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు అని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నాడన్నారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారు. నేటికీ నిందితులపై చర్యల్లేవు. ఈ సంఘటన మరువక ముందే ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల్లో వైసీపీకే సానుకూల స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని చేకూరుపాడులో టిడిపి జనసేన పార్టీలోని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు సంతనూతలపాడు నియోజకవర్గం అభ్యర్థి మేరుగు నాగార్జున పరిచయ కార్యక్రమంలో స్థానిక నాగులుప్పలపాడు మండలం నాయకత్వంలో చేకూరపాడు గ్రామ ఉప సర్పంచ్ గుండాల మహేశ్వరరావు, 2వ వార్డ్ సభ్యులు కృష్ణంరాజుతో పాటు సుమారు 10 కుటుంబాలకు చెందిన 40 మంది టీడీపీ కార్యకర్తలు, జనసేన పార్టీకి చెందిన చెజెర్లయ్య కుటుంబం పార్టీని వదిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ కుటుంబాలన్నింటికి మేరుగు నాగార్జున మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకరావులు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. వైసీపీ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో , సీనియర్ నాయకులు నలమలపు కృష్ణారెడ్డి , పోలవరపు శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ గుండాల సంతోష్, పోకూరి హరిబాబు, రాయపూడి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మట్టల ఆదివారం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం మట్టల ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వివిధ చర్చిల్లో మత పెద్దలు, వాక్యోపదేశకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు పునరుద్ధానం గురించి దైవ సందేశాలు ఇచ్చారు. చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి గ్రామాల్లోని పురవీధుల్లో ఈత మట్టలను పూలతో అందంగా అలంకరించి ఊరేగింపుగా తిరుగుతూ దేవుని పాటలు పాడుతూ స్తుతించారు. ఏసుక్రీస్తు పరిశుద్ధ యెరుషలేం దేవాలయంలోనికి అడుగుపెట్టిన రోజును మట్టల ఆదివారంగా క్రైస్తవులు జరుపుకుంటారని క్రైస్తవ మత పెద్దలు తెలిపారు.

'విప్లవకారుడు, నాస్తికునిగా భగత్ సింగ్'

అంశంపై ఈనెల 31న సభ

విశాలాంధ్ర - ఒంగోలు : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా "విప్లవకారునిగా నాస్తికునిగా భగత్ సింగ్" అనే అంశంపై ఈనెల 31వతేదీన ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో నాస్తిక సమాజం ఆధ్వర్యంలో సభ జరుగుతుందని నాస్తిక సమాజం నాయకులు సుధాకర్ ఆదివారం తెలిపారు. ఈ సభలో విప్లవకారునిగా, నాస్తికు నిగా భగత్ సింగ్ అనే అంశంపై అంబటి నాగయ్య , శాస్త్రీయ ఆలోచన విధానం అంశంపై డాక్టర్ జయ కుమార్ ఉపన్యసిస్తారని వివరించారు. ఈ సభకు సంబంధించిన కరపత్రాలను ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాస్తిక సమాజం నాయకులు సుధాకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ లు చిన్న వయసులోనే దేశం కోసం తమ ప్రాణాలు అర్పించారని ఈ సమాజ మార్పు కోసం భగత్ సింగ్ అనేక రచనలు చేశారని వాటిని నేటి తరానికి అందించడం కోసం ఈ సభను నాస్తిక సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కరపత్రం ఆవిష్కరణలో నాస్తిక సమాజం నాయకులు బి సుధాకర్, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, విప్లవ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ సుబ్బారావు, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి జార్జి, నాయకులు నరసింహారావు, అంకయ్య, ప్రజాకళా మండలి నాయకులు శ్రీనివాస్, ఓపిడిఆర్ నాయకులు పరిటాల సుబ్బారావు, మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు డి నాగేశ్వరరావు, హేతువాద సంఘం అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య, నాయ కులు ఎస్వీ రంగారెడ్డి, చంద్రశేఖర్, నాస్తిక సమా జం నాయకులు స్టాలిన్, కోటేశ్వరరావు, సుదర్శన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'చదలవాడ' కు కళామిత్ర పురస్కారం

విశాలాంధ్ర - ఒంగోలు : స్థానిక ఒంగోలులోని వీఐపీ రోడ్డులోని "పద్య సారస్వత పరిషత్"సంస్థ ఆవరణలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు, ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత, పద్యభారతి చదలవాడ లక్ష్మీ నరసింహారావును కలిసి వారు చేస్తున్న సాహిత్య సేవకు గుర్తింపుగా వారికి కళామిత్ర ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు కళామిత్రమండలి (తెలుగు లోగిలి)జాతీయ సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూలక్ష్మీ నరసింహారావు"ప్రబంధ యుగకర్త ఎర్రప్రెగడ"అనే పరిశీలనా గ్రంథంతోపాటు, శ్రీగిరి వెంకటేశ్వర శతకం,పద్యభారతి ఖండకావ్యాన్ని, తెలుగు జాతీయములు-నానుడులు-పుట్టుపూర్వోత్తరములు, రోజుకో సూక్తి మొదలగు గ్రంథాలను రచించారని అన్నారు. ఆయన సాంప్రదాయ బద్ధంగా పద్య కవిత్వం రాయడంలో గొప్ప వారని, పద్య సాహిత్యం పై వారి సేవలు నిరుపమానమైనవని, అందుకే వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నామని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, ప్రముఖ కవి యు.వి.రత్నం, నటులు ధేనువకొండ సుబ్బారావు,సాహితీ పోషకులు ఓరుగంటి ప్రసాద్,పి.గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీదు మరమ్మతులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఒంగోలు : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ బాషా ఆధ్వర్యంలో మజీద్ ఏ కౌశర్ కి (మసీద్) రిపేర్లు లైటింగ్ ఏర్పాటు కోసం ప్రవాస భారతీయుడు ఈదర సురేష్ ఆర్థిక సహకారంతో 17000వేల రూపాయలు ఈరోజు ట్రస్ట్ కార్యాలయం నందు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. ట్రస్టు చైర్ పర్సన్ షహనాజ్ ల ద్వారా మసీదు పెద్ద అమీర్ సాహెబ్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానం ఎంతో పవిత్రమైనదనిముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో తమ శక్తిమేరకు సమాజంలోని పేదలకు దానం చేయటం ఎంతో విశిష్టమైనదని అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ రంజాన్ మాసంలో చేసే ప్రతి దానం ఎన్నో రెట్లు ఫలితాన్ని ఇస్తుందన్నారు. మసీద్ మరమ్మతులకు ఆర్థిక సాయం అందించిన ట్రస్టు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

ఎన్నికల ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

ఆర్డీఓ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్

విశాలాంధ్ర - పర్చూరు : సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు అనుమతులు తీసుకోవాలని బాపట్ల ఆర్డీఓ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున సభలు, ర్యాలీలు, సమావేశాలు, కార్యాలయాల ప్రారంభాలకు అనుమతి తీసుకోవాలని సూచించారు. సువిధ యాప్ ద్వారాగాని, ఆర్ఓ కార్యాలయంలో గాని దరఖాస్తులు అందించాలని, పరిశీలించి సింగిల్ విండో విధానంలో 24 గంటలలో అనుమతి మంజూరు చేస్తామని తెలిపారు. పార్టీలు సమస్యలు తలెత్తకుండ ఎన్నికలు నిర్వహించటానికి తోడ్పాటు అందించాలని కోరారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సుబ్బయ్య, ప్రమీల, సంధ్యశ్రీ, నాగరాజు, మెహర్‌కుమార్, ఫణీంద్రబాబు, ఎంపీడీఓలు నితిన్, శ్రీదేవి, శ్రీనివాసరెడ్డి, వరప్రసాద్ ఉన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయం టంగుటూరులో చదవడం నాకిష్టం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. పిల్లలు చదివిన పుస్తకంలోని అంశాలను చూడకుండా చెప్పినవారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగ ఎస్ బ్రహ్మశ్రీ, రెండవ బహుమతి రూతు అనే విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయ టంగుటూరు నిర్వాహకులు గుమ్మడి వర్ధన రాజు మాట్లాడుతూ పిల్లలలో పుస్తక పఠనం అలవర్చే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కొనకనమిట్ల : ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమం కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్వీ బాలయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సిహెచ్ఓ హెల్త్ సూపర్‌వైజర్, టబీ సూపర్వైజర్, వైద్య సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు రావడం బరువు తగ్గిపోవడం సాయంత్రం వేళలో జ్వరం రావడం చాతి నొప్పి మొదలగు లక్షణాలు ఉండే వారు వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శైలజ హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి పొదిలి టీబీ నివారణ సూపర్వైజర్ నాగరాజు కుమారి స్టాఫ్ నర్సులు జ్యోతి వెంకటేశ్వర్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీఏఏ అమలు యత్నాలను అడ్డుకుందాం..

నిరంకుశ చట్టాన్ని నిరసిస్తూ

శాంతి ర్యాలీ, కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఒంగోలు : నగరంలోని పాత కూరగాయల మార్కెట్ సెంటర్లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించనునట్లు, ఈ కార్యక్రమానికి వామపక్ష లౌకికవాదులతో పాటు ముస్లిం సామాజిక వర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొనాలని, స్థానిక ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాలులో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వామపక్ష ముస్లిం ప్రజా సంఘాల నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టానికి నిరసనగా జరగనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని మతపరమైన ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రశాంతంగా జీవించే ప్రజల మధ్య చిచ్చుపెట్టడం తగదని రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని మార్చి 30వ తేదీన వామపక్ష లౌకిక పార్టీలు, ముస్లిం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో పాత కూరగాయల మార్కెట్ సెంటర్లోని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించనునట్లు ఈ కార్యక్రమానికి వామపక్ష లౌకికవాదులతో పాటు ముస్లిం సామాజిక వర్గం నుంచి భారీగా ఈ ర్యాలీలో పాల్గొనాలని స్థానిక ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాలులో నిరసన కార్య క్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వామ పక్ష ముస్లిం ప్రజాసంఘాల నాయ కులు ఆవిష్కరించారు సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులం దరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీనియర్ ముస్లిం నాయకులు ఏఐటీ యూనీ సయ్యద్‌సర్దార్, ముస్లిం సామాజిక కార్య కర్తలు హైకోర్టు అడ్వకేట్ షేక్ కరిముల్లా, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి సయ్యద్ ఇస్మాయిల్, కరీముల్లా ఖాన్, షేక్ కపిల్ భాష, ఆవాజ్ సయ్యద్ హుస్సేన్, ఇన్సాఫ్ షేక్‌సాలార్, షేక్ అబ్దుల్‌రావుఫ్, షేక్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నామినల్ రోల్స్‌ను అందజేయండి

విశాలాంధ్ర - కొమరోలు : పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాస్తున్న పదోతరగతి విద్యార్థుల సెంటర్ నామినల్ రోల్‌ను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెంటర్ చీఫ్‌కు మంగళ వారంలోపు అందజేయాలని కొమరోలుటౌన్ కస్టోడియన్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. పోస్ట్ మెటీరియల్‌తో పాటు పాఠశాల సెంటర్ నామినల్ రోల్‌ను తప్పని సరిగా పంపించవలసినందున తమ పాఠశాల విద్యార్థుల వివరాలు తప్పుగా నమోదు అయితే సరిచేయడానికి సంబంధించిన చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

గోడలు కట్టారు... క్యూరింగ్ మరిచారు

విశాలాంధ్ర - పుల్లలచెరువు : కోవిడ్‌తో దేశం ఉక్కిరి బిక్కిరి అయిన సంగతి తెలిసిందే. కోవిడ్‌ను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రమైన పుల్లల చెరువులో పది లక్షల రూపాయల నిధులుతో కోవిడ్ రూమును మంజూరు చేసింది. కాంట్రాక్టర్లు త్వర త్వరగా రేకుల షెడ్డును నిర్మించారు.దానికి కనీసం ఒక చెంబుడు నీళ్లు కూడా క్యూరింగ్ కోసం వాడలేదు. కాంట్రాక్టులు, అధికారులకు దానిగురించి పర్యవేక్షణ లేకుండా పోయింది. సిమెంటు ఇటుక గోడలకు ఎంత నీరు పోస్తే అంత గట్టితనం వస్తున్న సంగతి మరిచారు. బిల్లులు మీద వున్న శ్రద్ధ ఉంది కానీ అధికారులు గుత్తేదారులు పట్టించుకోకుండా గాలికి వదిలేసారు. నిర్మించడంలో లోపాలు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. సంబంధించిన అధికారులు వెంటనే పర్యవేక్షించి నాణ్యత పరమైన కట్టుబడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో నాయకులు

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : మండలంలోని పెద్ద బొమ్మలాపురం ఎంపీటీసీ-2 పొందుగుల నాగ లక్ష్మి దేవి వేంకట రెడ్డిల కుమార్తె వివాహం ఆదివారం పెద్ద బొమ్మలాపురం జరిగింది. ఈ వివాహ వేడుకలో మాజీ జడ్పీటీసీ అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్, మండల కన్వీనర్ గంటా రమణా రెడ్డి, వైఎస్ఎంపీపీ దర్శనం నాగయ్య, యడవల్లి ఎంపీటీసీ పొందుగుల మల్లేశ్వరి మల్లారెడ్డి, బొమ్మలాపురం ఎంపీటీసీ2 కిక్కురు నారాయణరెడ్డి, దంపతులు, చిన్న దోర్నాల ఎంపీటీసీ చింతల చెరువు వెంకటరెడ్డి, నాయకులు అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డిలు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దోర్నాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన సందస్సు, ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగమహేశ్వరీ మాట్లాడుతూ క్షయవ్యాధి అంటువ్యాధి. వీధి గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి సోకుతుంది. ప్రజలు మద్యానికి గుట్కా బీడీ ఖేనిలకు దూరంగా వుండాలన్నారు. వెక్కువకాలం దగ్గు, బరువు తగ్గటం, గళ్ళ పడటం 10రోజులకు మించి జ్వరం వస్తున్నట్లు అయితే దోర్నాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉచిత పరీక్షలు చెయించుకోవాలన్నారు. అలాగే టీబీ వ్యాధిగాస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. టీబీ మండల కోర్డినేటర్ వెంకటరమణ మాట్లాడుతూ టీబీ వ్యాధిగాస్తులకు ఉచితంగా ఆరునెలలు మందులు, అలాగే న్యూట్రిషన్ ఫుడ్ నెలకు రూ500. అందిస్తున్నామన్నారు. అలాగే డాక్టర్ వైద్య సంజీవ్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి 6నెలలు కచ్చితంగా మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమహేశ్వరీ డాక్టర్ వైద్యసంజీవ్ డాక్టర్ లావణ్య డాక్టర్ కలసంధ్య, మండల టీబీ కోర్డినేటర్ వెంకటరమణ. ఆరోగ్యామిత్రులు మందగిరి చంద్రశేఖర్, సాంబయ్య, హెడనర్స్ హెలిజబెత్ స్టాఫ్ నర్సులు మేరీబాయ్, నిర్మల, సుస్మా, హాస్పిటల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల్లో ధృవీకరణ పత్రాల జారీ నిలిపివేత

- సీఎం చిత్రం ఉండటంతో తంటాలు
- ఎన్నికల కోడ్‌తో నిలిచిన సర్టిఫికెట్ల జారీ
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - కనిగిరి : ఎన్నికల కోడ్ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ధ్రువీకరణ పత్రాల మంజూరుకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. గ్రామ వార్డు సచివాలయాల్లో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. అధికారుల మంజూరు చేసే ధ్రువీకరణ పత్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఫోటో ఉండటంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వాటి జారిని నిలిపివేశారు. దీంతో రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం. రైతులకు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేయాలంటే బ్యాంకులకు 1బి జతపరచాలి. వీటితోపాటు ఈపాస్ అడంగల్, ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాల కోసం వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే అక్కడ సిబ్బంది వాటిని తీసుకోవడం లేదు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో తిరస్కరిస్తున్నారు. దీంతో విద్యార్థుల వారి తల్లిదండ్రులు రైతులు ఏం చేయాలో తోచక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఆగాల్సిందేనని అధికారులు చెబుతుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంజూరు చేసే ధ్రువీకరణ పత్రాలపై సీఎం జగన్ ఉండటం వల్ల ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాటిని జారీ చేయలేమని అధికారులు సమాధానం ఇస్తున్నారు. దీంతో ధృవీకరణ పత్రలపై రాజకీయ నాయకుల చిత్రాలు ఎందుకు ముద్రిస్తున్నారని గతంలో ఎప్పుడు ఇలా లేదని వైసీపీ అధికారంలో వచ్చాక ఇటువంటి చిత్రాలు చూస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరమైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సీఎం జగన్ చిత్రాలు లేని పత్రాలు వచ్చిన తర్వాతే సర్టిఫికెట్లు జారీ చేస్తామని ప్రస్తుతానికి ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని సచివాలయ అధికారులు తెలుపుతున్నారు. సచివాలయ పరిధిలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి తక్కువ స్థాయిలో సామాగ్రి మంజూరు అయిందని తెలిసిన సమాచారం. గతంలో సీఎం జగన్మోహన్ రెడ్డి తో ఉన్న ధ్రువీకరణ పత్రాలు జారిని నిలుపుదల చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు సీఎం జగన్ నవరత్నాల చిత్రాలను తొలగించి నూతనంగా ముద్రించిన పత్రాలు సచివాలయాలకు వస్తాయని సమాచారం. బియ్యం కార్డులు, పింఛన్లతో పాటు పథకాలకు సంబంధించిన పత్రాల మంజూరును నిలుపుదల చేశారు. కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగానికి వ్యతిరేకం

విశాలాంధ్ర - ఒంగోలు : ఎలక్టోరల్ బాండ్స్ చట్టం 2017లో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం చేసిందని, అది రాజ్యాంగ విరుద్ధమైన చట్టమని హిందూ కాలేజ్ రిటైర్డ్ లెక్చరర్ సి ఎస్ ఆర్ ప్రసాద్ అన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం ఆసరా ఆధ్వర్యంలో ఎలక్టోరల్ బాండ్స్ -రాజకీయ అవినీతి అనే అంశంపై సభను నిర్వహించారు. ఈ సభకు ఆసరా అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి ఎస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వాలు ఏ చట్టాన్ని తీసుకువచ్చిన లోక్ సభలో, రాజ్యసభలో చర్చించి ఆమోదం తీసుకోవాలన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ద్రవ్య బిల్లు పేరుతో లోక్ సభకు పరిమితం చేసి ఆమోదింపచేసుకుందని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని తీసుకురావడం వెనుక బీజేపీ దురుద్దేశం ఉందన్నారు. ఎలక్టోరల్ బాండ్లు ఎవరు కొన్నారో, ఎంతకు కొన్నారో, ఏ రాజకీయ పార్టీకి ఇచ్చారో అన్న విషయాలు రహస్యమని, సమాచార హక్కు చట్టం కింద రాకుండా ఆనాటి ఆర్థిక మంత్రి అరుణ్ జెట్లీ అన్ని రకాల జాగ్రత్తలు చూసుకున్నారని ధ్వజమెత్తారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి పార్టీకి రూ. 6వేల 9వందల కోట్లకు పైగా సింహ భాగం తీసుకోక, వామపక్ష పార్టీలు మినహా జాతీయ, ప్రాంతీయ పార్టీలన్నీతీసుకొని ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజనాల కేసు వేసినప్పటికీ, సుప్రీంకోర్టు తీర్పు చెప్పడానికి ఏడు సంవత్సరాల సమయం పట్టిందని వ్యాఖ్యానించారు. బాండ్లు తీసుకున్న రాజకీయ పార్టీలు వాటిని నగదు కింద మార్చుకొని బాండ్లను తిరిగి ఇచ్చిన వారికే ఇవ్వమని తీర్పు చెప్పటం ఆశ్చర్యకరమన్నారు. ఎలక్టోరల్ బాండ్లనే క్విడ్ -ప్రో కు లాంటివని, ప్రభుత్వం నుండి లబ్ది పొందిన వారు అక్రమ వ్యాపారాలకు పాల్పడిన వారే ఎలక్టోరల్ బండ్లు కొని రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చారని స్పష్టం చేశారు. గతంలో కూడా ట్రస్టులు ఏర్పాటు చేసి రాజకీయ పార్టీలకు వాటి ద్వారా గుత్త పెట్టుబడిదారులు విరాళాలు ఇచ్చే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చట్టం చేసిందన్నారు. ఆ చట్టానికి పదును పెట్టి ఎన్డీఏ ప్రభుత్వం పకడ్బందీగా అమలు జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఎలక్టోరల్ బాండ్స్ సుప్రీంకోర్టు మంచి తీర్పు చెప్పిన ఏ రాజకీయ పార్టీ స్పందించి ప్రజల్లోకి తీసుకుపోకపోవటం ఆశ్చర్యకరమన్నారు. ఇటువంటి సభల ద్వారా ప్రజలలో ఎలక్టోరల్ బాక్స్ పై అవగాహన కల్పించాలన్నారు. సభ ప్రారంభంలో ఆసరా కార్యవర్గ సభ్యులు ఎన్ భూపతి రావు ఆహ్వానం పలకగా, వి సింగయ్య వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిజం పత్రిక మాజీ సంపాదకులు ఎం సి వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పి వి ఆర్ చౌదరి, ట్రేడ్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమ రెడ్డి, కే వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలాజీ

విశాలాంధ్ర - రేపల్లె : చేనేత కార్మికుడు కుటుంబం ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులను, భూ ఆక్రమణదారులపై చట్ట పరమైన తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాలెం సుబ్బారావు చేనేత వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్న సుబ్బారావు తనకు ఉన్న అప్పులను తీర్చుకోవడానికి పూర్వీకుల నుంచి సక్రమిం చిన భూమిని సుబ్బారావు కుటుంబానికి తెలియకుండా రెవెన్యూ అధికారులు అధికార పార్టీకి చెందిన కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్లో ఎక్కించడంతో తన భూమిని కబ్జా చేశారని తన భూమిని తనకు అప్పగించాలని కొంత కాలంగా రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా ఫలితం లేక పోవడంతో శనివారం సుబ్బారావు రైలు కింద పడి మృతి చెందగా సుబ్బారావు భార్య పద్మావతి, కుమార్తె వినయ లు తాము ఉంటున్న ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని బాలాజీ ఆవేదన చెందారు. ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులను భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, జి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై శ్రీ వీరరాఘవ స్వామి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక గడియార స్తంభం కూడలి వద్ద ఉన్న శ్రీ వేదవల్లి, కనకవల్లీ సమేత శ్రీ వీర రాఘవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేక, పూజాది కార్యక్రమాలను ఆలయ అర్చకులు దిట్టకవి వాసుదేవ సంపత్ కుమారాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని, దేవేరులను శేష వాహనంపై వేంచేపు చేసి సుమంగళ వాయిద్యాల మధ్య పట్టణ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జీవిఎల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన బీసీ కాలనీలోని 20 కుటుంబాలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పూనూరు గ్రామానికి చెందిన ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు ల ఆధ్వర్యంలో పర్చూరు టీడీపీ కార్యాలయంలో వైసీపీకి చెందిన వారు టీడీపీలో చేరారు. వారిని ఎమ్మెల్యే సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని, ముఖ్యంగా యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా ఉండటంతో రాష్ట్ర పునర్నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని దృక్పథంతో వైసీపీని వీడి టిడిపిలో చేరారు అన్నారు. పార్టీలో వారి గౌరవానికి సముచిత స్థానం అందిస్తామని తెలియజేశారు.అందరూ కలిసి సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు . గ్రామాలలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తప్ప, ఈ ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నప్పటికీ కనీస మరమ్మతులు కూడా చేయలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ టీడీపీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి , రాయపాటి సీతయ్య, వెంకటస్వామి, శేఖర్, బొత్తులు చంద్రయ్య బోయపాటి హనుమంతరావు, తన్నీరు వెంకట్రావు, కుంచపు అంజయ్య, ఆదియ్య అచ్చే మార్తయ్య పత్తిపాటి చిన్నోడు , బాబు పాల్గొన్నారు.

కోన రఘుపతికి ముస్లిం మైనార్టీల మద్దతు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల పూర్తి మద్దతు వైసీపీ అభ్యర్థి, శాసనసభ్యులు కోన రఘుపతికే ఉందని మాజీ కౌన్సిలర్, మైనార్టీ నాయకులు సయ్యద్ పీర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని జమేదారుపేట 6,8 వార్డుల నుంచి 27 మంది ముస్లిం సోదరులు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీతో బీజేపీ కలయిక ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే అని వారు తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న శాసనసభ్యులు కోన రఘుపతికి ఖచ్చితంగా తాము మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మేము చూసిన బాపట్ల వేరు అభివృద్ధి చెందిన బాపట్ల వేరని మరొకసారి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, బాపట్లలో కోన రఘుపతి ఖచ్చితంగా విజయం సాధించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మరింతగా అభివృద్ధి చెందాలని కోరుతున్నామన్నారు. వారి వెంట పలువురు ముస్లిం నాయకులు ఉన్నారు.

గోపిరాజుకి మండల కన్వీనర్ పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోపిరాజు యాదవ్‌పై శనివారం జరిగిన దాడిలో గాయ పడి ఒంగోలులోని రిమ్స్ హాస్పి టల్‌లో చికిత్స పొందుతున్నాడు. గోపిరాజును ఆదివారం బల్లికురవ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముద్దపట్టి చంద్రశేఖర రావు (శంకరన్న) పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఆనందబాబు తనయుడి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్క అఖిలేష్ తెలియజేశారు. మండలంలోని జంపని గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి మహిళలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు షేక్ హనీఫ్, వేల్పుల రవి ప్రసాద్, గవిని లక్ష్మీ దుర్గ, పట్టిప్రోలు యోబు తదితరులు పాల్గొన్నారు.

పేదలసేవే ఎస్టూనీడీ పౌండేషన్ ధ్యేయం

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామీణ పేదలకు సేవే లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా స్థాపించిన ఎస్టూనీడీ పౌండేషన్ నాలుగేళ్ల పూర్తి చేసుకుని ఐదవ వసంతంలోకి ప్రవేశించింది. ఈ నేపథ్యంలో బాపట్ల మండలం అడవిపల్లిపాలెం గ్రామంలోని విద్యార్థులకు ఆదివారం పరీక్షా సామాగ్రి పౌండేషన్ కార్యదర్శి రమ్యపావని తోట, తోట సురేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి దేశంలోకి అడుపెట్టిన నేపథ్యంలో రోజువారీ కూలీలు, రిక్షా కార్మికులు ఆకలితో అలమటిస్తుండగా నిత్యావసర సరుకులు అందించి తమ పౌండేషన్ సేవలకు శ్రీకారం చుట్టామన్నారు. సేవాకార్యక్రమాలు, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించాలనే ఆలోచనతో అవసరంలో ఉండే వారికి సహాయం అందించటమే తమ కర్తవ్యంగా ప్రతి అడుగు బాపట్ల గ్రామీణ ప్రాంతాలలో భోజన పంపిణీ, నిత్యావసర సరుకులు పంపిణీ, మెడికల్ క్యాంపులు, ఆర్థిక అవగాహనా కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణ వనరుల వితరణ ద్వారా ఉపాధి కల్పనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కరోనా లాక్డౌన్ సందర్భములో గ్రామీణ విద్యార్థులు విద్యకు దూరం కాకూడదనే ఆలోచనతో గ్రామీణ విద్య కేంద్రాలు ద్వారా క్షేత్ర స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ అధ్యక్షులు సురేష్ బాబు తోట మాట్లాడుతూ స్వస్థలం బాపట్ల ప్రాంతం మీద మక్కువ, కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్‌లో ఇన్స్పెక్టర్‌గా హైదరాబాద్‌లో పని చేసిన మా తండ్రి తోట సురేంద్రబాబు దాతృత్వ స్వభావం, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌండేషన్ తరుపున మరిన్ని సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టనున్నట్లు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గోగు శివ, మల్లాడి రత్నమ్మ, గ్రామ పెద్దలు బొంది దేవుడు, చొడిపిల్లి అప్పరావు, ఎరిపిల్లి నూకరాజు, జామి.సత్యారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని దేవరపల్లిలో పూరిల్లు దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు జూపూడి రోశయ్య ఇంటిలో ఉన్న సామాగ్రితో సహ ఇల్లు దగ్ధమైంది. ఆదివారం వైసీపీ ఇన్‌చార్జి యడం బాలాజీ సంఘటన ప్రదేశాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన తోపాటు తోకల కృష్ణమోహన్, పార్టీనాయకులు ఉన్నారు.

టీడీపీలోకి ఆకుల మధుబాబు

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరుకు చెందిన వైసీపీ నాయకులు ఆకుల మధుబాబు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఏలూరి పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషిచేస్తానని మధుబాబు తెలిపారు. వీరివెంట పార్టీనాయకులు ఉన్నారు.

డయోగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : స్థానిక నెల్లూరు బస్టాండ్ సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ డయాగ్నోస్టిక్‌ను ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) ఆదివారం ప్రారంభించారు. డయాగ్నోస్టిక్స్ మిషనరిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ రోజు రోజుకి ప్రజలలో పెరుగుతున్న అనారోగ్యాన్ని గుర్తించేందుకు మరిన్ని డయాగ్నోస్టిక్ సెంటర్లు ఒంగోలుకి ఎంతో అవసరం ఉందన్నారు. నూతన ప్రారంభోత్సవం సందర్భంగా లక్ష్మీ డయాగ్నోస్టిక్స్ సెంటర్ అధినేత నాపూరి రాంబాబు నెలరోజుల పాటు ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు అందించటం అభినందనీయమన్నారు. ఒంగోల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ రోగ నిర్ధారణ పరీక్షలలో 30 సంవత్సరాల అనుభవం ఉన్న రాంబాబు సొంతగా డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తోటకూర వెంకట్రావు మాట్లాడుతూ రాంబాబు సేవలను ఒంగోలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ రాం బాబు కుటుంబం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, మస్తాన్ నాయుడు, డాక్టర్ జాకోబ్ దంపతులు, డాక్టర్ సురేష్, డాక్టర్ విజయ వాణి, వైసీపీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కి కార్మిక సంఘాల నివాళి

విశాలాంధ్ర- చీమకుర్తి : భగత్ సింగ్, రాజగురు,సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా చీమకుర్తి కార్మిక ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సిహెచ్. కొండయ్య అధ్యక్షతన పంగులూరి కృష్ణయ్య భవన్లో జరిగింది. సీఐటీయు నాయకులు పూసపాటి వెంకటరావు, బొడ్డు ఓబులేసు, ఏడుకొండలు, అశోక్, కేవీపీఎస్ నాయకుడు రామా రావు, రైతుసంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరి పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమదుల గ్రామంలో ఇటీవలె ప్రతిష్ట జరిగిన ఆంజనేయ స్వామి గుడికి విచ్చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు ఎమ్మెల్యేకు తిలకందిద్ది స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని పార్టీ నాయకులతో సమావేశమై సమన్వయంతో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్ల పనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, ఈరప్పనేని వాసు, సింగ్ చంద్రశేఖర్ సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ కొండలరాయుడు సూరిశెట్టి సతీష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి వైసీపీ అభ్యర్థి కోన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బాపట్ల మండలం మూలపాలెం నుంచి కోన రఘుపతి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. అదేవిధంగా కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి బాపట్ల పట్టణం 9వ వార్డు మూర్తిరక్షణనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తారు. అదేవిధంగా కోన రఘుపతి తనయుడు కోనా నిఖిల్ పిట్టలవాని పాలెం మండలం సంగుపాలెం కోడూరు గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. వీరితో పాటు ప్రముఖ సినీ నిర్మాత కోన వెంకట్ కర్లపాలెం మండలంలో కొన్ని రోజుల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభిచనున్నట్లు తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోన కోరారు.

దివ్యాంగురాలికి కర్రల అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం దాసరిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు కె. కుమారికి వరికూటి అశోక్ బాబు చేతులమీదుగా సంక కర్రలు అందజేసినట్లు వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య తెలిపారు. వేమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబును వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లారామయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ స్థాయిలో అర్హులైన దివ్యాంగులకు, పేదప్రజలకు అందుబాటులో ఉంటున్న అశోక్‌బాబును వేమూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. వైసీపీ జిల్లా దివ్యాంగుల మేనేజర్ రంగయ్య ఉన్నారు.

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి : హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నుపల్లి గ్రామంలోని అంకమ్మ తల్లి దేవాలయాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈయన వెంట గ్రామ సర్పంచ్ ఏల్చూరి శివ పార్వతి హరిబాబు, మండల కన్వీనర్ చంద్రశేఖరరావు, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

బాల సుబ్బారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కడప జిల్లా ఒంటిమిట్ట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బాల సుబ్బారావుకు చెందిన మూడు ఎకరాల 10 గంటల స్థలాన్ని వైసీపీ నాయకులు ఆక్రమించడంతో అప్పుల పాలైన కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. దీని సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు బీసీ సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి ఆదివారం మండల కేంద్రంలో తెలుగు దేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దివి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు వైసీపీ నాయకులు కార్యకర్తల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసే అధికారులు గానీ, నాయకులు గానీ రాష్ట్రంలో కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల సుబ్బారావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కారకులకు కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. నిండు కుటుంబం అద్దాంత రంగా తనువు చాలించటం ఎంతో బాధాకరమన్నారు ఏఒక్క అధికారి కూడా దీనిని పట్టించుకోక పోవడం విచా రకరమన్నారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కందుల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఓరు గంటి నాగేంద్రం, విన్నకోటి రామారావు, టీడీపీ నాయకులు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కే మూర్తి సొంటి కోటయ్య, లఖిం శెట్టి నారాయణ, కావూరు శీను పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన : ఎస్ఐ

విశాలాంధ్ర - టంగుటూరు : టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలకూరపాడు, పుల్లారెడ్డి పాలెం గ్రామాలలో టంగుటూరు పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. గ్రామాలలోని పలు వీధులలో పారా మిలటరీ బలగాలు స్థానిక పోలీసులు కవాతు చేస్తూ ఎన్నికలపై మరియు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టంగుటూరు ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లకుండా ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు వేయాలని మీకు అండగా మేముంటామని ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలనే సంకల్పంతోనే ఈ ఫ్లాగ్ మార్చ్‌ను చేస్తూ ప్రజలకు మేమున్నామని ధైర్యం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు, స్థానిక టంగుటూరు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపును బాగు చేయించండి .. సారూ

విశాలాంధ్ర - సీఎస్‌పురం : చేతి పంపును బాగు చేయించండి సారు అంటూ మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో చేరిన డిజిపేట మెయిన్ రోడ్‌లో పునీత ఆంధ్రీయ కాలనీ గ్రామ కాలనీ ఎస్టీ కుటుంబాలు వారు ఎంపీడీఓను కోరుతున్నారు. ఈ కాలనీలో సుమారు 20 కుటుంబాల వారు నివసిస్తూ ఉన్నారు. ఆ సంఘంలో ఒక బోరు, ఒక బోరింగు గతంలో ఉన్నాయి. బోరు మోటర్ చెడిపోయి సుమారు ఆరు నెలలు అయింది. ఒక బోరింగు కూడా కొట్టుడు రాడ్డు అరిగిపోయి సుమారు నాలుగు నెలలతో గడ్డపార తీగలు చుట్టి నీళ్లు వచ్చి రాక ఇబ్బందులతోటి గడుపుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విషయాన్ని మండల బోరింగ్ మెకానిక్ లింగయ్యకు అనేకమార్లు చెప్పినప్పటికీ ఫలితం లేదు. చేతిపంపుకు ఉన్న అరిగిపోయిన రాడ్డు విరిగిపోవడంతో 20 కుటుంబాలు నీళ్లు లేక పరిసర ప్రాంతం నీళ్లు దగ్గరలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. కనుక సిఎస్‌పురం మండల అభివృద్ధి అధికారి వారు ఎండలు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వెంటనే బోరింగు మెకానిక్‌ను ఉప్పలపాడు పంచాయతీలో పునీత ఆంధ్రీయ కాలనీకి పంపించి బోరింగ్ మరమ్మత్తులు చేపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ సీఎస్‌పురం మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కేవై పెద్ద మస్తాన్ కోరారు.

వివాహా వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర - ముండ్లమూరు : మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మిట్ట సుబ్బారెడ్డి, కళావతి దంపతుల కుమార్తె వధువు మిట్ట రమ్య వివాహ కార్యక్రమానికి దర్శి మాజీ ఎమ్మెల్యే, దర్శి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై వధువు రమ్య కు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి రాకతో పెళ్లి మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, ముతికేపల్లి కోటిరెడ్డి, కొనతం అంజిరెడ్డి, నెమలిదిన్నె సుబ్బారెడ్డి, కొనతం పాపిరెడ్డి, ముతికే పల్లి కృష్ణారెడ్డి, కొనతం సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నేత శివప్రసాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆయనకు నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఆదివారం రేపల్లెలో అనగాని శివప్రసాద్ సమక్షంలో నర్రా సుబ్బయ్య కేకును కట్ చేయించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జీవితంలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకుంటూ సంతోషంగా ఉంటూ మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని నర్రా సుబ్బయ్య ఆకాంక్షించారు.

వేములవాడలో సూపర్ సిక్స్ పథకాల అవగాహన

విశాలాంధ్ర - హనుమంతుని పాడు : కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వేములపాడు గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" పథకం కింద సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరియు ఉగ్ర నరసింహారెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక బారి మెజార్టీతో గెలిపించాలని తిరుపతిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, బ్రహ్మంగౌడ్, సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, శివకుమారి, చీకటి వెంకటసుబ్బయ్య, కోట పాటి శేషయ్య పాల్గొన్నారు.